# యేసు సాతానుకన్నా శక్తిమంతుడు వ్యక్తులను సాతాను అణచివేత నుండి విడుదల చేస్తాడు

పిల్లలకు బోధించేవారు D2b ని తప్పక చదివి అధ్యయనంచేయాలి.

**ప్రార్థన :** ప్రియమైన యేసు ప్రభువా, నీవు పరలోకం నుండి ఈ లోకాన్ని పాలిస్తున్నావు. మా సమాజంలో ఎవరైతే నీ వైపుకు తిరుగుతారో వారందరినీ అపవిత్రాత్మల నుండి విడుదల చేయడం ద్వారా నీ ప్రేమను మరియు శక్తిని చూపించు.

వ్యక్తుల అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోవాలి.


**1. అపవిత్రాత్మ బంధకాలలో ఉన్న వారితో యేసు నామంలో తగిన విధంగా ప్రవర్తించడానికి ప్రార్థనతోనూ దేవుని వాక్యంతోనూ మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి.**

**గమనిక :** సాతాను ఒక వ్యక్తిని అణచివేశాడంటే ఆ వ్యక్తి దయ్యం పట్టిన వాడనీ లేదా అవిత్రాత్మచేత పీడించబడుతున్న వాడని దేవుని వాక్యం చెప్తుంది. శారీరక అనారోగ్యాన్ని మరియు మానసిక పీడనను యేసు స్వస్థపర్చగలడు. ఒక అపవిత్రాత్మ మనిషిని అణచి వేయవచ్చు మరియు విచిత్రంగా ప్రవర్తించేలా చేయవచ్చు. కాని దేవుని వాక్యాన్ని అనుసరించి అపవిత్రాత్మ మనిషిని ఆవహించదు లేదా ఒక వ్యక్తి యొక్క ఆత్మను స్వంతం చేసుకోదు.

ప్రజలను అవిత్రాత్మ నుండి విడుదల చేయడమెలాగో యేసు తన శిష్యులకు చూపించాడు. యేసు ఒక అన్యురాలైన బాలికను అపవిత్రాత్మ నుండి ఏ విధంగా విడుదల చేశాడో మత్తయి 15:22-28లో చూడండి.



- తన కూతురు పక్షాన ఎవరు యేసును సహాయ మడిగారు? (22 వచనం)
- అపవిత్రాత్మ ఆ బాలికనేమి చేసింది?
- ఆ స్త్రీని గూర్చి యేసు శిష్యులేం చేశారు? (23వ)
- ఆ స్త్రీ నిజంగా నీతిమంతురాలా? సహాయానికి అర్హురాలా? (23-27వ)
- ఆ బాలిక తల్లిలోని ఏ గుణాన్ని యేసు మెచ్చుకొన్నాడు? (28వ)
- యేసు ఆ స్త్రీకి ఏ విషయాన్ని నిశ్చయంగా చెప్పాడు?
- స్వస్థతనొంది మంచి ఆరోగ్యం పొందడానికి ఆ బాలికకు ఎంత సమయం పట్టింది?



మత్తయి 17:14-21లో యేసు ఒక యూదా బాలున్ని అపవిత్రాత్మ నుండి ఏ విధంగా విడుదల చేశాడో చూడండి.

- తన కుమారుని పక్షాన ఎవరు యేసును సహాయమడిగారు? *(14వ)*
- అపవిత్రాత్మ బాలున్ని ఏం చేసింది? *(15వ)*
- ఆ బాలునికి ఏం చేయడంలో శిష్యులు విఫలమయ్యారు? *(16వ)*
- ఎటువంటి వారు అపవిత్రాత్మలతో ఎక్కువగా సమస్యలెదుర్కొంటారు? *(17వ)*
- యేసు అపవిత్రాత్మతో ఏమన్నాడు? ఏం చేశాడు? *(17-18 వ)*
- యేసు శిష్యులు ఆ దయ్యాన్ని ఎందుకు వెళ్ళగొట్టలేకపోయారు? *(20వ)*
- అపవిత్రాత్మలను వెళ్ళగొట్టడానికి మనం ఏం చేయాలి? *(21వ)*

సాతానుపై అధికారం గూర్చి యేసు శిష్యులు ఏం నేర్చుకొన్నారో **లూకా 10:17–20**లో చూడండి :

- ఏ అధికారంవల్ల యేసు శిష్యులు ప్రజలను దయ్యాల నుండి విడుదల చేశారు? *(17వ)*
- తన శిష్యులకున్న అధికారాన్ని యేసు ఏ విధంగా వివరించాడు? *(19వ)*
- విశ్వసించిన శిష్యులా లేక అపవిత్రాత్మలా ఎవరు శక్తిగలవారు? *(20వ)*
- అపవిత్రాత్మల మీద అధికారం కన్నా ఏ సత్యాన్ని బట్టి విశ్వాసులు ఎక్కువగా సంతోషిస్తారు?

**యేసు శిష్యులు ప్రజలను అపవిత్రాత్మల నుండి విడుదల చేశారు.**

పౌలు మరియు సీలలు ఒక బాలిక నుండి అపవిత్రాత్మను ఏ విధంగా వెళ్ళగొట్టారో **అపొ.కా.16:16–19**లో చూడండి.



- ఆ బాలికను ఎటువంటి అపవిత్రాత్మ పీడించింది? *(16వ)*
- అపవిత్రాత్మ పీడనలో ఉన్న బాలికను ప్రజలు ఏ విధంగా వాడుకొన్నారు?
- పౌలు మరియు అతని జతపనివారెవరో ఆ అపవిత్రాత్మకు తెలుసా? *(17వ)*
- పౌలు అపవిత్రాత్మను ఏ విధంగా వెళ్ళగొట్టాడు. *(18వ)*



- అది ఎంత త్వరగా ఆ అమ్మాయిని వదిలి వెళ్ళింది? *(18వ)*
- ఆ బాలిక యజమానులేం చేశారు, *(19–21వ)*

**అపొ.కా.19:11–20**లో ఒక సమాజాన్ని అపొస్తలుడైన పౌలు అపవిత్రాత్మల నుండి ఏవిధంగా విడుదల చేశాడో చూడండి

- పౌలుకు అపవిత్రాత్మల మీద ఏ విధమైన అధికారం ఉంది? *(11 – 12 వ)*
- అవిశ్వాసులు యేసు నామాన్ని వాడుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఏం జరిగింది? *(13–16వ)*
- అపవిత్రాత్మలను వెళ్ళగొట్టడానికి మనం ఏ నామాన్ని పయోగించాలి? *(17వ)*
- అపవిత్రాత్మల నుండి విడుదల పొందినవారు అంత వరకు ఉపయోగించిన మంత్రతంత్రాలను ఏం చేయాలి. *(18–19వ)*
- మనం అపవిత్రాత్మలను వెళ్ళగొట్టిన చోట ఏం సందేశమివ్వాలి? *(20వ)*

**2. మీ జత పనివారితో కలిసి రాబోవు వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి :**

- మీ సమాజంలో ప్రజలను ఇబ్బందిపెడుతున్న రకరకాల అపవిత్రాత్మలను గూర్చి చర్చించండి.
- మీ జతపనివారిలో ఎవరైనా గానీ లేదా మీ సంఘంలోని విశ్వాసులెవరైనా గానీ అపవిత్రాత్మలచేత పీడించబడుతున్న వారి కొరకు ప్రార్థించాలనీ వారిని విడుదలచేయాలని ప్రభువుచేత నడిపించబడుతున్నారేమో కనుగొనండి.
- అపవిత్రాత్మల చేత పీడించబడుతున్నవారు విడుదల పొందేలా వారి కొరకు ప్రార్థించడానికి మిమ్మల్ని నడిపించమని అందరూ కలిసి ప్రార్థించండి.
- ప్రజలను అపవిత్రాత్మల నుండి విడుదల చేయడంలో అనుభవం కలిగిన క్రైస్తవులను సంప్రదించి వారి అనుభవాలు తెలుసుకోండి.

- మీరు ఎవరి విడుదల కొరకై ప్రార్థించబోతున్నారో వారికి సువార్త ఏ విధంగా అందించాలో ముందుగానే సిద్ధపడండి.
- దయ్యాలను వెళ్ళగొట్టడం ఒకపెద్ద దృశ్యంగా చేయకూడదుకాని యేసును గూర్చిన సువార్తను బహిరంగంగా అందరిలో ప్రకటించాలనీ అపవిత్రాత్మలనుండి విడుదల కావాలని కోరిన వారికొరకు మాత్రమే ప్రార్థించాలని ఒక అంగీకారానికి రండి.

**3. రాబోవు ఆరాధనా సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

ప్రజలను అపవిత్రాత్మల నుండి విడుదల చేసిన యేసును గూర్చి ఆయన శిష్యులను గూర్చి కథలు చెప్పండి లేదా చదవండి. మీరు మొదటి భాగంలో ఇవ్వబడిన కథలు చెప్పినట్లయితే ఆ ప్రశ్నలను కూడ అడగండి.

అపవిత్రాత్మల నుండి విడుదల పొందిన వారిని గూర్చి విశ్వాసులు చెప్పాలని కోరండి.

అపవిత్రాత్మల పీడన గూర్చిన సత్యాలు వివరించండి అంటే :

- చాలా అనారోగ్యాలను దేవుడు అనుమతిస్తాడు గనుక అవి అపవిత్రాత్మల వల్లనో లేదా సాతాను నుండో రావు.
- ప్రజల పాపపూరిత ప్రవర్తన వారి హృదయంలోనుండి వస్తుంది దయ్యాల నుండి కాదు.
- తమకు దేవునికన్నా ఎక్కువ శక్తి ఉందని ప్రజలకు అపోహ కలిగించడం ద్వారా సాతాను మరియు అపవిత్రాత్మలు ప్రజలను మోసగిస్తాయి.
- అపవిత్రాత్మలచేత పీడించబడుతున్న వారి కొరకు ప్రార్థించే అధికారం విశ్వాసులందరికీ ఉంది.
- మనం సువార్త బోధిస్తున్నప్పుడు ఆటంకం కలిగించాలని అపవిత్రాత్మలు ప్రయత్నిస్తే వాటిని వెళ్ళిపొమ్మని మనం ఆజ్ఞాపించాలి.

**పిల్లలు** తాము తయారుచేసుకొన్న అంశాలను ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోహాను 13:21-27 చదవండి. అతి పరిశుద్ధమైన చిట్టచివరి రాత్రి భోజనంలో ఇస్కరియోతుయూదా మోసపూరితంగా యేసుతో కలసి రొట్టెవిరిచాడు. అప్పుడు సాతాను యూదాలో ప్రవేశించాడు.

ఇద్దరు లేదా ముగ్గురు కలిసి ఒక జట్టుగా ఏర్పడి ప్రార్థించండి. ఒకరినొకరు ప్రోత్సహించుకోండి. ప్రణాళికలు తయారు చేసుకోండి.

మత్తయి 8:16ను అందరూ కలిసి **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net